# CS (Main) Exam,2021

HXS-C-TLG

# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (Compulsory)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు
*Time Allowed : **Three Hours***

గరిష్ఠ మార్కులు : **300**
*Maximum Marks : **300***

---

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

**ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :**

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు / విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటింపక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)** unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

**Q1. ఈ క్రింది అంశాలలో ఏదైనా ఒకదానిని గురించి సుమారు ఆరువందల (600) పదాలలో వ్యాసరచన చేయండి :** *100*

(a) పిల్లల్లో పౌష్టికాహారలోపం

(b) ప్రపంచ శాంతి–సవాళ్ళు

(c) మాతృభాష – ప్రాథమిక విద్య

(d) అద్దెగర్భం – సామాజిక అంగీకారం

**Q2. ఈ క్రింది గద్య భాగాన్ని శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను స్పష్టంగా వ్రాయండి :** *12×5=60*

ప్రాచీన భారత దేశంలో రాచరిక వ్యవస్థ చాలా ప్రభావ వంతంగా ఉండేది. రాజే రాజ్యానికి ఆత్మ వంటివాడు. ప్రాచీన ధార్మిక గ్రంథాల ప్రకారం రాజే ప్రజలకు దైవం. రాజుగారి సహాయంతో ప్రజల తమ దుఃఖాన్ని పోగొట్టుకొనేవాళ్ళు. రాజు లేని సమాజం పరిస్థితి దుఃఖదాయకం. ప్రాచీన భారతీయ పండితులు ఎప్పటి కప్పుడు రాజులేదా రాజ్యం ఆవిర్భావం గురించి తను అభిప్రాయాలను వెలిబుచ్చుతూ ఉండేవారు. ఇవి వివిధ సిద్ధాంతాల రూపంలో కొన్ని ప్రతిపాదనలను మనముందుంచాయి. ఆధ్యాత్మిక సిద్ధాంతం, శక్తి సిద్ధాంతం, రక్షణ సిద్ధాంతం, సామాజిక ఒప్పందాల సిద్ధాంతం మెదలైనవి.

కౌటిల్యుడు రాజ్యాన్ని ముఖ్యమైన, అవసరమైన, సంక్షేమదాయకమైన వ్యవస్థగా భావించారు. ఆయన రాజు ఆవిర్భావాన్ని దశలవారీగా విశ్లేషించలేదు. పెద్ద చేప చిన్న చేపను మింగినట్టు ప్రాచిన కాలంలో బలవంతులు బలహీనులను అణచివేశారని తన 'అర్థశాస్త్రం' లో స్పష్టంగా చెప్పాడు. ప్రజలు ఇలాంటి దురన్యాయంతో హింసింపబడ్డారు. దీన్ని మత్స్యనామం అంటారు. అంటే చిన్న చేపను పెద్దచేప తినడం. మరో మాటలా చెప్పాలంటే ఆటవిక న్యాయం. హింసకు గురైన ప్రజలు సామూహికంగా తమలోని సమర్థుణ్ణి రాజుగా ఎన్నుకునేవారు. వాళ్ళు వ్యవసాయ ఉత్పత్తిలో ఆరవ వంతు, వ్యాపారంలో వచ్చిన లాభంలో

పదవవంతు రాజుకు ఇచ్చేవిధంగా నిర్ణయం తీసుకొనేవారు. దానికి బదులుగా రాజు ప్రజల సంక్షేమాన్ని తన బాధ్యతగా తీసుకొనేవాడు. రాజు తాను నిర్ణయించిన నియమాలను అతిక్రమించిన ప్రజలను శిక్షించేవాడు. ఇంద్రుడి లాగా, యముడి లాగా రాజును రక్షకుడుగాను, పరిపాలకుడిగాను భావించేవారు. కౌటిల్యుడి ప్రకారం, రాజుమాటను తిరస్కరించడం లేదా ఆయన్ను అవమానించడం నిషేధం.

రాజుగారు రక్షణ ఇచ్చే సమాజంలో ప్రజలు ఇళ్ళ తలుపులు తెరచి పెట్టి భయం లేకుండా తిరిగేవారు. రాజు రక్షణలో స్త్రీలు బంగారు నగలు ధరించి ఒంటరిగా తిరిగే వారు. రాజు రక్షణలో ఉన్న సమాజంలో మానవత్వపు పాలన ఉండేది. అలాంటి రాజ్యం అన్ని విధాలుగా అభివృద్ధిచెందేది. ఈ సత్యం ఇతర ప్రాచీన గ్రంథాలతో పాటు కౌటిల్యుని 'అర్థశాస్త్రం' లో కూడా సూత్రికరించబడింది. పూర్వం రాజు పదవి చిరస్థాయిగా ఉండేది కాదు లేదా ఆయన అధికారాలకు కళ్ళెం ఉండేది. అయితే వేదకాలం తరువాత, రాజ్యం పరిధి విస్తృతమవుతూ రావడంతో, రాజు హక్కులు, గొప్పదనం కూడా పెరుగుతూ వచ్చింది. ప్రజారక్షణకు బదులు రాజ రక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఏర్పడింది. రాజుగారి గౌరవం పెరిగేకొద్దీ ఆయన అభిమానం, గొప్పదనం, ఆడంబరం పెరగసాగాయి. శుక్రాచార్యుడి చేతుల్లో కూడా ఈ సత్యానికి సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయి.

(a) రాజు, రాజ్యానికి సంబంధించిన ప్రాచీన దృక్పథం ఏమిటి ? *12*

(b) 'మత్స్య న్యాయం' – అన్యాయం అంటే ఏమిటి ? *12*

(c) రాజుకు, ప్రజలకు ఉన్న పరస్పర సంబంధానికి ఆధారం ఏమిటి ? *12*

(d) 'మానవత్వపు పాలన' అంటే ఏమిటి ? *12*

(e) వేదకాలం తరువాత రాజ్యంలో వచ్చిన మార్పులేవి ? *12*

**Q3. ఈ క్రింది ప్రస్తావికను మీ సొంత మాటలలో మూడవ వంతు పరిమాణానికి కుదించండి. దీనికి శీర్షిక అవసరం లేదు :** *60*

రాజా రామ్‌మోహన రాయ్ స్థాపించిన బ్రహ్మ సమాజ ప్రభావానికి అడ్డంకులు సృష్టించటం కోసం భారత దేశంలోని వారి పౌరసంఘాలవాళ్లు క్రీ.శ. 1830 లో ధర్మ సమాజాన్ని స్థాపించారు. అదే సమయంలోనే విద్యార్థుల్లో ఆధునిక భావాలను ప్రేరేపిస్తూ హ్రనీ దెరిజియో హిందూ కళాశాలలో అకడమిక్ అసోసియసన్ స్థాపించారు. సమాజాన్ని క్షీణింపజేస్తున్న దురాచారాలను, మూఢనమ్మ కాలను పారద్రోలడంప్రజలను జాగరూకులను చేయటం లక్ష్యంగా బలోపేతం కొనసాగింది. ఈ సంస్థే 'యువ బెంగాళ్' అనే మరో సంస్థను స్థాపించింది. హిందూ కళాశాల ఉద్యోగస్తులు సృష్టించిన సమస్యల వల్ల ఈ సంస్థ విడిపోయింది. ఇందులోని సభ్యులు తదనంతర కాలంలో బ్రహ్మ సమాజంలో చేరారు. రాజా రామ్ మోహన రాయ్ మరణానంతరం బ్రహ్మ సమాజ దార్శనికత్వం బెంగాలులోని ప్రముఖ వ్యాపారవేత్త అయిన ద్వారికానాథ్ ఠాగూర్ చేతికిమారింది. 19వ శతాబ్దపు 4, 5, దశాబ్దాలలో ప్రజలను చైతన్యపరచడం కోసం ఇటువంటి సామాజిక సంస్థలు అనేకం పుట్టు కొచ్చాయి. ఈ క్రమంలోనే 1851వ సం.లో జాతీయ రాజకీయ సంస్థ 'బ్రిటీష్ ఇండియన్ అసోసియేషన్' అను సంస్థ ఏర్పాటయింది.

ఇలాంటి సన్నివేశాలే బొంబాయిలోనూ కన్పించసాగాయి. ఈ ప్రదేశంలో గౌరవస్థానంలోనూ, సుసంపన్నులు గాను ఉన్న పార్శీలు ఈ రకమైన ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహించారు. వీళ్ళు ఆంగ్లేయుల పాలనను సమర్థించారు. మహారాష్ట్ర ప్రాంతంలో ఆంగ్ల సంప్రదాయాన్ని నేర్పించే ఎలిఫిన్‌స్టన్‌కళాశాలలో చదివి అభివృద్ధిలోకి వచ్చిన పూర్వ విద్యార్థులైన యువకులే ఇందులో సభ్యులు. పేరెన్నికగన్న. మేధావి బాలశాస్త్రి జంబేకర్ గారు ఆంగ్ల–మరాఠీ 'బొంబాయిమిర్రర్' ను స్థాపించి ఆంగ్లేయుల పాలనలో భారతీయుల భాగస్వామ్యంగురించి, ఆంగ్లేయులు మోపుతున్న శిస్తులు, రుసుంలపై ధ్వజమెత్తారు. మరొక మేధావియైన రామకృష్ణ విశ్వనాథ్‌గారు భారత దేశ చరిత్ర అనే గ్రంథాన్ని మరాఠీ భాషలో రచించారు. ఇందులో ఆంగ్లేయులపాలనా విధానాలను విమర్శించారు. ఆంగ్లేయులకు భారతీయులకు మధ్యగల సన్నిహితసంబంధాల దృష్ట్యా సర్దుకు పోతున్నారని

విమర్శించారు. మరాఠలో మరో మేధావియైన గోపాల్  హరిదేశ్ ముఖ్ పూనే నుంచి ప్రచురితమయే 'ప్రభాకర్' లో రచించిన వ్యాసాలలో భారత దేశానికి స్వాతంత్ర్యం లభించటంలో ఉన్న నష్టాల్ని బేరీజు వేస్తూ ఒక వ్యాసం ప్రచురించారు. ఇతని అభిప్రాయం ప్రకారం భూస్వామ్య సంప్రదాయంతో పాటుగా, మేధో సంపన్నులకు సాధారణ ప్రజానికానికీ మధ్య పెద్ద అగాధం ఉండట మనే రెండు ప్రధాన కారణాల వల్ల భారత స్వాతంత్ర్యానికి నష్టం వాటిల్లు తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

యువ విద్యార్థులు బ్రిటీష్  వాళ్లకు ఉన్న హక్కులు భారతీయులకు కూడా ఉండాలని కోరడంతో 1852 లో ఏర్పడిన బాంబే అసోసియేషన్  సభ్యుల మధ్య చీలిక ఏర్పడింది. దాని వల్ల సమాజంలోని అగ్రవర్ణ ఉదారవాద వ్యాపారులు దీనికి దూరమయ్యారు.మద్రాసు సంస్థ మాత్రం జమీందారుల భారతీయ రైతులను స్వలాభానికై దోపిడీ చేయటాన్ని గుర్తించింది. ఆ సమయంలోనే ఈస్టిండియా కంపెనీ అధికార పత్రం పునఃపరిశీలించటం జరిగింది. పై మూడు సంస్థలు బ్రిటీష్ రాజ్యపాలనలోని దౌష్ట్యం వల్ల జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ లండన్ పార్లమెంటుకు వినతిపత్రాలను సమర్పించాయి.

*(300 పదాలు)*

**Q4. ఈ క్రింది తెలుగువచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి :** *20*

ప్రతిదేశచరిత్ర ఆదేశ భౌగోళిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. భారతదేశానికి సంబంధించి చూస్తే, దాని నాగరికత అనాదికాలం నుంచి అభివృద్ధి చెందుతూనే ఉంది. భారతదేశానికి ఉత్తరాన భయంకరమైన పర్వతాలు, దక్షిణాన సముద్రాలు ఆటంకాలుగా ఉండడం వల్ల భారత దేశం మిగిలిన ప్రపంచానికి వేరుగా ఉంది. అందు వల్ల విదేశీ ప్రభావం ఎక్కువగాలేదు. 1600 మై ళ్ళ పొడవు, 50 మై ళ్ళ వెడల్పు ఉన్న హిమాలయాలు పడమర నుంచి తూర్పువరకు పెట్టని గోడలా ఉంది. తూర్పున పట్కోలు, నాగ, లుషాలు కొండల్లో దట్టమైన అడవులు ఉండడం వల్ల రాకపోకలకు ఆటంకంగా ఉంది. పశ్చిమాన కొన్నిదార్లు ఉన్నాయి. ఉదాహరణకు ఖైబర్, బోలన్ వాటి ద్వారా విదేశీయులు వచ్చేవారు. దక్షిణంవైపు

శతాబ్దాల తరబడి సముద్రం రాకపోకలకు అంతరాయంగా ఉంది. ఆ తరువాత నౌకాయానంలో చాలా అభివృద్ధి జరిగింది. దాంతో సముద్ర వ్యాపానికి సముద్రం సులభమార్గం అయింది. 1498 లోవాస్కో డీగామా నాయకత్వంలో పోర్చుగసులు మొదటి సారిగా సముద్రమార్గంలో భారత దేశానికి వచ్చారు. తరువాత డచ్, ఫ్రెంచ్, ఇంగ్లీష్  వాళ్ళు వచ్చారు. భారత దేశంలో తమ సార్వభౌమాధికారాన్ని నెలకొల్పడానికి వాళ్ళలో వాళ్ళు చాలా కాలం పోరాడుకున్నారు. అలా భారత నాగరికత మీద విదేశీ ప్రభావం పడకపోకడానికి భారత భౌగోళిక పరిస్థితి కారణమైంది.

**Q5. ఈ క్రింది ఖండికను ఇంగ్లీసు నుండి తెలుగులో అనువదించండి :** *20*

At the stroke of the midnight hour, when the world sleeps, India will awake to life and freedom. A moment comes, when we step out from the old to the new. It is fitting that at this solemn moment we take the pledge of dedication to the service of India. The service of India means the service of the millions who suffer. It means the ending of poverty and ignorance. It means the ending of disease and inequality of opportunity. The ambition of the greatest man of our generation has been to wipe every tear from every eye. That may be beyond us, but as long as there are tears and suffering, so long our work will not be over. This is no time for petty and destructive criticism, no time for ill-will or blaming others. We have to build the noble mansion of free India where all her children may dwell.

It is a fateful moment for us in India, for all Asia and for the world. A new star rises, the star of freedom in the East, a new hope comes into being. May the star never set and that hope never be betrayed !

**Q6. (a) ఈ క్రింది వాటిని మీసొంత వాక్యాలలో ప్రయోగించండి :** *2×5=10*

(i) గోడమీదపిల్లి 2

(ii) కుప్పు కూలు 2

(iii) చేతిలో చేయి వేసి చెప్పటం 2

(iv) కన్ను కుట్టినది 2

(v) మన్ను మిన్ను గానక ఉండు 2

(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : *2×5=10*

(i) వ్యాధి *2*

(ii) భూమి *2*

(iii) చాలా *2*

(iv) పోరు *2*

(v) స్తంభం *2*

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి : *2×5=10*

(i) పెరుగుదల *2*

(ii) అంతర్గతం *2*

(iii) ఓటమి *2*

(iv) విదేశీ *2*

(v) ఇరుకు *2*

(d) ఈ క్రింది పదాలలోని అక్షరదోషాలను సరిచేయండి : *2×5=10*

(i) క్ర్యూరమైన్న *2*

(ii) సులభమైనది *2*

(iii) కండించు *2*

(iv) బోదకుడు *2*

(v) వ్యతిరేఖం *2*